క్లుప్తంగా

ప్రారంభమైన అగ్గి మల్లన్న జాతర



డొంకేశ్వర్: మండలంలోని జీజీ నడ్కుడలో అగ్గి మల్లన్న జాతర గురువారం ప్రారంభమైంది. ఆలయాన్ని ముస్తాబు చేసిన నిర్వాహకులు మొదటి రోజు స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కల్యాణం, ప్రత్యేక పూజలు చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే జాతరలో శుక్రవారం గ్రామస్తులు బోనాలు తీయనున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెర్కిట్: ఆర్మూర్ మండలం పిప్రిలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ జీవన్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేపీ గంగారెడ్డి, సీహెచ్ రాజారెడ్డి, టి గంగారెడ్డి, జి భూపతిరెడ్డి, డి మహేందర్, జి సాగర్, ఎస్ భాస్కర్, డి అనిల్, ఈ మురళి, పి సుమన్, డి రాకేశ్, ఈ శ్రీనివాస్, డి జలందర్, ఎం సుకుమార్, జి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో..

రెంజల్: రెంజల్ మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగభూషణంరెడ్డి, ఇందిరారెడ్డి, సాయిబాబాగౌడ్, సగ్గు వెంకటి, ఆసాని అనిల్, సయ్యద్ సల్మాన్, గైని సాయిలు, సయ్యద్ సమీ, హన్మాండ్లు, శివ, రజాక్, హైమద్, ప్రభాకర్, మాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో కబ్జాకు గురవుతున్న నిజాంసాగర్ కాలువ బౌండ్రీని కాపాడి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజర భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం కోటగిరిలో కబ్జాకు గురవుతున్న సాగర్ కాలువను గురువారం పార్టీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఆక్రమణలు తొలగించాలని అధికారులకు విన్నవిస్తుంటే నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. నాయకులు రాజేశ్వర్, రాందాస్, విఠల్‌గౌడ్, సాయిలు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

రజాకార్ ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు



వర్ని(మోస్రా): మోస్రా మండల కేంద్రంలో గురువారం రజాకార్ సినిమా ప్రదర్శనను వర్ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రదర్శనకు అనుమతి లేదంటూ వర్ని ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో చిత్ర ప్రదర్శనను నిలిపి వేశారు. ప్రదర్శనకు ముందస్తుగా అనుమతి తీసుకోకపోవడం వల్ల నిలిపివేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. సినిమా ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా గ్రామస్తులు రాత్రి రాస్తారోకో నిర్వహించారు. శాంతియుతంగా చిత్ర ప్రదర్శన నిర్వహిస్తే పోలీసులు అన్యాయంగా ప్రదర్శనను నిలిపివేశారని ఆరోపించారు.

చందూర్‌లో కుస్తీ పోటీలు

వర్ని(చందూర్): మండల కేంద్రంలో అల్లమ ప్రభువు జాతర సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీలకు చుట్టుపక్క గ్రామాలతో పాటు మహారాష్ట్రకు చెందిన మల్లయోధులు పాల్గొన్నారు. మహారాష్ట్రకు చెందిన 14ఏళ్ల పల్లవి కుస్తీ పోటీల్లో బహుమతి గెలుపొందింది.

వేములపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

ఆర్మూర్: ఉద్యమ నాయకుడు వేములపల్లి కిరణ్‌కుమార్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు అడుగులు వేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో ప్రగతిశీల యువజన సంఘం సభ్యులు కిరణ్ కుమార్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, తూర్పాటి శ్రీనివాస్, ప్రసాద్, విజయ్, నిఖిల్, నజీర్, రవి పాల్గొన్నారు.

'బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి'

కమ్మర్‌పల్లి: ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని అరుణోదయ కళాకారులు వి సత్తెక్క, అశోక్, కిషన్ డిమాండ్ చేశారు. గురువారం కమ్మర్‌పల్లిలోని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో అరుణోదయ కళాకారులు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన గద్దర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. గద్దర్‌ను విమర్శించడమంటే తెలంగాణ ఉద్యమాన్ని కించపరచడమేనని ఆక్షేపించారు. కార్యక్రమంలో కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

- మహాత్మా గాంధీ వర్ధంతి సభల్లో వక్తలు
- ఘన నివాళులు అర్పించిన ప్రజలు



బాల్కొండ మండల కేంద్రంలో..



ఎస్సారెస్పీ వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్ : దేశ స్వాతంత్ర్య కోసం శాంతియుతంగా పోరాటం చేసిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని వక్తలు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ గాంధీ అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



ఆర్మూర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం సభ్యులు



వర్ని: మోస్రా మండలం చింతకుంటలో..



కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

రెంజల్: విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ డీఈ రమేశ్ సూచించారు. గురువారం మండలంలోని దూపల్లి శివారులో 'రైతు పొలం బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు వివరించారు. రైతులు విద్యుత్‌లో ఏ చిన్న సమస్య తలెత్తినా టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కొత్తగా కనెక్షన్ తీసుకునే వారికి రాయితీలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా కట్టడి చేసేందుకు సంస్థ చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతు పొలం బాట ద్వారా క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు రెంజల్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో బోధన్ ఏడీఈ ప్రభాకర్, ఏఈలు భూమేశ్, అజార్, లైన్‌మన్ శ్రీనివాస్, ఏఎల్ఎంలు మగ్దూం, మురళి, విద్యాసాగర్, రెంజల్, దూపల్లి, దండిగుట్ట గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పొలం బాట నిర్వహిస్తున్న అధికారులు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

బాల్కొండ : రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో శివకృష్ణ సూచించారు. గురువారం బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో బాల్కొండ, ముప్కాల్ మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వంద శాతం ఇంటి పన్ను వసూలుకు కృషి చేయాలన్నారు. అనంతరం డీఎల్‌పీవోతో పాటు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు విజయభాస్కర్‌రెడ్డి, నరేశ్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



డీఎల్‌పీవో, ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీడీవోలు, జీపీ కార్యదర్శులు

నూతన కమిటీ ఎన్నిక



వర్ని(మోస్రా): ఎమ్మార్పీఎస్ మోస్రా మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుడుం విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్ సాయిలు, దావుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బెల్దారు సాయిలు, అబ్బయ్య, కార్యదర్శిగా సందపు గంగారాం, కోశాధికారిగా పోచయ్య, ప్రచార కార్యదర్శిగా గంగాధర్ ఎన్నికయ్యారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

కమ్మర్‌పల్లి: సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుననుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, ఇన్‌చార్జి వెంకటస్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మాదిగ, ఉప కులాల సభ్యులు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వర్గీకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు పాలెపు కిశోర్‌కుమార్, మైలారం సుధాకర్, నర్సయ్య, పోడేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె గంగారెడ్డికి సన్మానం



బాల్కొండ: పసుపు బోర్డు జాతీయ చైర్మన్‌గా నియామకమైన పల్లె గంగారెడ్డిని గురువారం బాల్కొండ, ముప్కాల్ మండలాలకు చెందిన బీజేపీ నాయకులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. నియామకానికి కృషి చేసిన ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నర్సయ్య, నాయకులు భూమారెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

పట్టా భూముల పరిశీలన

రుద్రూర్: పొతంగల్ మండలం హంగర్గా శివారులో ఉన్న పట్టా భూములను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం పరిశీలించారు. గతంలో ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిలో ఇసుక ఉండడంతో సాగు చేయలేక పోతున్నామని కొందరు రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ హంగర్గా శివారులో పర్యటించి సంబంధిత అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అలాగే కోటగిరి మండల కేంద్రంలో కబ్జాకు గురవుతున్న నిజాంసాగర్ కాలు వ బౌండ్రీ ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. సాగర్ కాలువపై ఉన్న కబ్జాలను తొలగించాలని కొంత కాలంగా సీపీఐ నాయకులు ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కాలువ సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్రమ కట్టడాలు తొలగించాలని, రెవెన్యూ, ఇరిగేషన్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.



భూముల వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

ఫిజియోథెరపీ శిబిరం ప్రారంభం

ఆర్మూర్: పట్టణంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి రాజగంగారాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిత కేంద్రంలో ప్రతి గురువారం ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఫిజియోథెరపిస్ట్ అరుణ, ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ కిషన్, సురేశ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలేఖ్య, ఆపరేటర్ రఘు, మెసెంజర్ రవి, సీజీవీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

బోధన్: ప్రపంచ కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సాలూర మండలంలోని మందర్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కుష్ఠు వ్యాధి, మలేరియా వ్యాధుల నివారణపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజ్‌కుమార్ వ్యాధుల లక్షణాలు, నివారణ జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎల్‌టీ శ్రీనివాస్, ఆశావర్కర్ లక్ష్మి, హెచ్ఎం రవిరాజ్, ఉపాధ్యాయులు ప్రసన్న, అనురాధ, శివశంకర్, గగన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్



వేల్పూర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



బాల్కొండ: కిసాన్‌నగర్‌లో..

- గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తిచేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని బీఆర్ఎస్‌నాయకులు మండిపడ్డారు.



కమ్మర్‌పల్లిలో..



ఆర్మూర్‌లో..



నందిపేటలో..

జీవాలకు టీకాలు వేయించాలి



బోధన్‌రూరల్: పాడి పశువులు, పెంపుడు జంతువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ బోధన్ ఏడీ రోహిత్‌రెడ్డి అన్నారు. పశు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం బోధన్ మండలంలోని పెంటాకుర్దులో పాడి రైతులు, పెంపుడు జంతువుల యజమానులకు వాటి సంరక్షణ, టీకాలపై అవగాహన కల్పించారు. పెంపుడు, వీధికుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పాడి పశువులు, పెంపుడు జంతువులను కొనుగోలు చేసే వారు రవాణ సమయంలో గాయాలు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు సురేశ్ కుమార్, సిబ్బంది నారాయణ, మురళి, రైతులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాల పునర్విభజనకు షెడ్యూల్

నందిపేట్: నందిపేట, డొంకేశ్వర్ మండలాల్లో ఎంపీటీసీ స్థానాల పునర్విభజనకు షెడ్యూల్ ఖరారైనట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు గురువారం తెలిపారు. శుక్రవారం ఎంపీటీసీ స్థానాల ప్రకటన చేస్తామన్నారు. శుక్రవారం, శనివారం అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. ఫిబ్రవరి ఒకటి, రెండవ తేదీల్లో అభ్యంతరాల పరిశీలన, 3న తుది జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు



బాలుడిని స్కూల్‌లో చేర్పిస్తున్న అధికారులు

రుద్రూర్: బడీడు పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఎస్సై సాయన్న హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో భాగంగా గురువారం బాల కార్మికశాఖ ఆధ్వర్యంలో దుకాణాలను, వ్యాపార సంస్థలను పరిశీలించి పిల్లలను పనిలో పెట్టుకోవద్దని అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని ఓ దుకాణంలో గంగాప్రసాద్ అనే బాలుడు పని చేస్తున్నట్లు గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులను పిలిపించి చైల్డ్ కమిటీ ద్వారా కౌన్సిలింగ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ హెడ్‌మాస్టర్‌కు సమస్యను వివరించి పదో తరగతిలో చేర్పించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూపర్‌వైజర్ బానోత్ బాబు నాయక్, చరణ్‌సింగ్, మహేశ్, శివకృష్ణ, రిజ్వాన్, షౌకత్ బేగం పాల్గొన్నారు.

'వినయ్‌రెడ్డిని విమర్శిస్తే సహించం'



సమావేశంలో మాట్లాడుతున్న భూమేశ్‌రెడ్డి

డొంకేశ్వర్: కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డిపై బీజేపీ నాయకులు విమర్శలు చేస్తే సహించేది లేదని పార్టీ మండల అధ్యక్షుడు గౌడిసెరం భూమేశ్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వినయ్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ నాయకులకు లేదన్నారు. ఆయన గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజాసమస్యలను సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నాడని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన రాకేశ్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన రూపాయికే వైద్యం, ఇళ్ల నిర్మాణాల వాగ్దానాలు ఎటు పోయాయని విమర్శించారు. సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, నాయకులు దేగాం గంగారెడ్డి, బండి గంగాధర్, ఫరీద్, సుమన్, రామకృష్ణ, సిద్ధార్థ పాల్గొన్నారు.

అపార్ నంబర్‌ను జనరేట్ చేయాలి



హెచ్ఎంలకు సూచనలు చేస్తున్న ఎంఈవో

పెర్కిట్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ నంబర్‌ను జనరేట్ చేయాలని ఎంఈవో రాజగంగారాం ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అపార్ నంబర్ కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రుల సమ్మతి పత్రాన్ని తీసుకుని అపార్ నంబర్‌ను జనరేట్ చేయాలన్నారు. అలాగే పాఠశాలల మౌలిక అవసరాలకు సంబంధించిన యూడైస్ ఫార్మట్‌ను హెచ్ఎంలు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బల్దియా ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

బోధన్‌టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు బి మల్లేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఇఫ్టు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణకు వినతిపత్రం అందజేశారు. సమానపనికి సమాన వేతనం అందించాలన్నారు. నాయకులు మహేశ్, పెద్ద గంగామణి, భూమయ్య, శివకుమార్, గాబ్రియేల్, గోపి, రాజు, మరియమ్మ, అబ్బయ్య, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఆదా పద్ధతులను అవలంబించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఆర్మూర్: వరి పంటలో సాగునీటిని ఆదా చేసుకొనే పద్ధతులను రైతులు అవలంబించాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఓంకార్ సనుత్న సూచించారు. ఆర్మూర్ పట్టణం ఆలూర్ రోడ్డులోని రైతులకు వరి పంటలో తడి, పొడి సాగు పద్ధతులపై డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. వరిలో కలుపును తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని కేవలం 45 తడులతో తడి పొడి విధానం పాటించి సాగు చేయవచ్చని సూచించారు. రైతులు నూతుల నారాయణరెడ్డి, కాటిపల్లి వెంకట్‌రెడ్డి, యాళ్ల నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఏజెంట్ గై 001(తెలుగు)-11.10, రాచరికం (తెలుగు)-1.25, మహిష (తెలుగు)-4.15, డాకు మహారాజు(తెలుగు)-6.45, స్కై ఫోర్స్(హిందీ)-9.50
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	మదగజరాజ(తెలుగు)-10.10 7.10 10.20, స్కై ఫోర్స్(హిందీ)-1.20, డాకు మహారాజు(తెలుగు)-4.05
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-2	ఏజెంట్‌గై001(తెలుగు)-11.00 4.40, మదగజరాజ(తెలుగు)-1.30 7.30 10.20
స్క్రీన్-3	సంహారం(తెలుగు)- 1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45, డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40, దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30, మహిష(తెలుగు)-2.00, రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15, స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25, మదగజరాజ(తెలుగు)-4.15, ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	83,800	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	76,680		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800